



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, ఫిబ్రవరి 15, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## రాజ్యసభకు మళ్లీ వద్దిరాజు

### వరుసగా రెండోసారి అవకాశం ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత

### నేడు నామినేషన్ వేయనున్న రవిచంద్ర



హైదరాబాద్: బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేరును పార్టీ అధి నేత కె.చంద్రశేఖర్‌రావు ఖరారు చేశారు. రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రం నుంచి మూడు స్థానాలకు జరిగే ఎన్నికకు సంబంధించి గురువారంతో నామినేషన్ల దాఖలు గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, వేముల ప్రశాంత్‌రెడ్డితోపాటు ఇతర సీనియర్ నేతలతో చర్చించి వద్దిరాజు అభ్యర్థిత్వంపై కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా అసెంబ్లీలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వద్దిరాజు గురువారం నామినేషన్ దాఖలు చేస్తారు. కేటీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరవుతారు. రాష్ట్రం నుంచి రాజ్యసభలో ఏడుగురు సభ్యులు ప్రాతినిథ్యం వహిస్తుండగా అందరూ బీఆర్ఎస్‌కు చెందిన వారే

(మిగతా 2వ పేజీలో)



పదేళ్లు తానే సీఎంగా ఉంటానని, ప్రజలు ఆశీర్వదిస్తే ఇంకో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వెంటనే అధికారంలోకి వస్తామని కేసీఆర్ అంటున్నాడని, కేసీఆర్ ఎట్లా వస్తడో ఆయన సంగతేందో చూస్తానని అన్నారు. 'చంద్రశేఖర్‌రావు.. నీకు సూటిగా సవాలు విసురుతున్నా..ఈ పదేళ్లలో నా ఒక్క వెంట్రుకనైనా పీకుతావేమో చూడు..' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఖేల్ ఖతం..దుకాణ్ బంద్ అయ్యిందని అన్నారు. శాసనసభకు రావడానికి చేతకాని కేసీఆర్ వీల్ చైర్లలో నల్లగొండ సభకు వెళ్లి సెంటిమెంట్ డ్రామాలకు తెర తీస్తున్నారని విమర్శించారు.

- ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లూ ఇందిరమ్మ రాజ్యమే: రేవంత్
- కేసీఆర్ సవాల్ విసురుతున్నా..ఈ పదేళ్లలో నా ఒక్క వెంట్రుకైనా పీకుతావేమో చూడు
- కంచర గాడిదలను ఇంటికి పంపి రేస్ గుర్రాలను తెచ్చామని ప్రజలు అంటున్నరు
- వీల్‌చైర్‌లో నల్లగొండకెళ్లి సెంటిమెంట్ డ్రామాలకు తెర తీశారు

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి: రేవంత్

హైదరాబాద్, వార్తమిర్రర్ : ప్రజలు మళ్లీ కేసీఆర్ మాయలో పడవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. పోలీసు, జైళ్లు, అగ్నిమాపక, ఎక్సైజ్, రవాణా శాఖల్లో కానిస్టేబుళ్లుగా ఎంపికైన మొత్తం 13,445 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను సీఎం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే.. 'కేసీఆర్ 3,565 రోజులు అధికారంలో ఉన్నారు. అప్పుడే మా ప్రభుత్వం ఏమీ చేయలేదని విమర్శలు చేస్తున్నారు. కుటుంబ సభ్యులకు పదవులు లేకపోతే నెలల సమయం కూడా ఆగకుండా తన కూతురు కవితతో సహా అందరికీ పదవులు ఇచ్చారు. జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పడిన గంటల వ్యవధిలోనే తన కుటుంబ సభ్యులకు మంత్రి పదవులు ఇచ్చుకున్నారు. 2019లో కూతురు కవిత ఓడిపోతే కేసీఆర్‌కు ఎంతో దుఖం వచ్చింది. ఆరు నెలలు తిరగకముందే ఎమ్మెల్సీ చేశాడు. ఇలా కుటుంబ సభ్యులు, బంధువులకు రాజకీయ పదవులు లేకపోతే వంద రోజులు కూడా ఆగని కేసీఆర్...నిరుద్యోగుల్ని మాత్రం పట్టించుకోలేదు. దాదాపు పదేళ్లుగా 30 లక్షల మంది యువత ఉద్యోగాలకు కోసం ఎదురు చూసేలా చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రయత్నం చేస్తుంటే..కాళ్లలో కట్టె పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం తిరస్కరించింది. కామారెడ్డిలో కేసీఆర్‌ను అక్కడి ప్రజలు బండ కేసి కొట్టి ఓడించారు. తెలంగాణను కుటుంబం కోసం బలి ఇచ్చిన కేసీఆర్‌కు తెలంగాణ యువ పోలీసులు తగిన బుద్ధి చెబుతారు. గత ప్రభుత్వంలోని కంచర గాడిదలను ఇంటికి పంపించి, రేస్ గుర్రాలను ప్రభుత్వంలోకి తెచ్చుకున్నామని ప్రజలు అనుకుంటున్నారు..' అని రేవంత్ అన్నారు.

**నేను రేవంత్ అన్నలా అండగా ఉంటా..**

'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే ఉద్యోగ నియామకాలకు సంబంధించిన కోర్టు సమస్యలు పరిష్కరిస్తూ ఒక్కో విభాగంలో ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తోంది. నిరుద్యోగులతో సంతోషం పంచుకోవాలనే ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తున్నాం. ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా నేను పదవీ స్వీకారం

(మిగతా 2వ పేజీలో)

## ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన ఏఐసీసీ



ఢిల్లీ: తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ప్రకటించింది. రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్‌కు ఏఐసీసీ అవకాశం ఇచ్చింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. దీంతో పెద్దల సభలోకి యువకుడు అనిల్ కుమార్ యాదవ్ అడుగుబెట్టనున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక విషయంలో అనిల్ కుమార్ యాదవ్ పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. యూత్ కాంగ్రెస్ కోటాలో అనిల్‌కు అవకాశం కల్పించింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక.. అజయ్ మాకెన్, సయ్యద్ నాసిర్ హుస్సేన్, చంద్రశేఖర్‌లను రాజ్యసభ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ కర్ణాటక నుంచి ఎంపిక చేసింది. మధ్య ప్రదేశ్ నుంచి అశోక్‌సింగ్‌ను ఏఐసీసీ ఎంపిక చేసింది. వీరంతా రేపు(గురువారం) నామినేషన్ వేయనున్నారు.

**రేణుకా చౌదరీ ఎవరి కోటా.?**

తెలంగాణ నుంచి కాంగ్రెస్ ఎంపిక చేసిన రేణుకా చౌదరీ పేరు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. విశాఖలో పుట్టిపెరిగిన రేణుకా చౌదరీ.. బెంగళూరులో చదువుకున్నారు. 1984లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. 1986 నుంచి 1998 వరకు తెలుగుదేశం పార్టీ చీఫ్ విప్‌గా పని చేశారు. కేంద్ర మంత్రిగా కూడా పని చేశారు. 1998లో టిడిపిని వీడి కాంగ్రెస్‌లో చేరిన రేణుకా ఖమ్మం నుంచి వరుసగా రెండు సార్లు ఎంపీగా గెలిచారు. వివాదస్పద

(మిగతా 2వ పేజీలో)

## ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్తత

### రైతులను కలవనున్న ముగ్గురు కేంద్ర మంత్రులు




2లో

### నీకు చేతకాకపోతే తప్పుకో...

## నేను చేసి చూపిస్తా

- కాళేశ్వరం పునరుద్ధరణపై సీఎంను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్య
- ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బురద రాజకీయాలు చేస్తోంది
- ఎంత తక్కువ చేసి మాట్లాడినా కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని
- ఇందులో మేమేలాంటి తప్పు చేయలేదు..
- ఎలాంటి విచారణకైనా సిద్ధం



2లో



## బొబ్బిలి సభలో "అమ్మా రజనీ" అంటూ నారా లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు

2లో

## రాజధాని ఫైల్స్ ప్రదర్శనను ఆపండి

- హైకోర్టును అభ్యర్థించిన వైఎస్సార్‌సీపీ న్యాయవాది ప్రశాంత్
- వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ జయసూర్య
- మధ్యంతర ఉత్తర్వులపై నిర్ణయం వాయిదా

2లో



# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షే ప్రమాదాలకు కారణం

**ప్రమాదంలో గాయపడిన కాంట్రాక్టు కార్మికునికి 30 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి. మెరుగైన వైద్యం అందించాలి**

**పర్మిషన్ లేని వాహనాలను నడుపుతున్న కాంట్రాక్టర్ పై సహకరిస్తున్న అధికారులపై విచారణ చేయించాలి**

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి మధు**







మందమర్రి ఫిబ్రవరి 14 : వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణిలో అధికారుల నిర్లక్ష్య వైఖరితోని, కాంట్రాక్టర్ల అహంకార పూరితమైన చర్యల వల్ల ఓబీలలో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగుతున్నాయని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి మధు,దూలం శ్రీనివాస్ లు ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం తెల్లవారు జామున శ్రీరాంపూర్ డివిజన్ లోని ఎస్ఆర్పి వన్ ఓసిపి లో ఆగి ఉన్న వోల్వో వెహికల్ ను భారత్ బెంజ్ వెహికల్ వచ్చి డీ కొట్టిన ప్రమాదంలో మొగిలి శ్రీకాంత్ (24) యువకునికి కుడికాలు పూర్తిగా విరిగి తెగిపోవడం జరిగిందని బాదితున్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం జరిగిందని,బాధితుడు ముర్మూర్ (గోదావరిఖని) చెందిన వాడని వివాహం జరగలేదని ప్రస్తుతం కార్మికుని పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, లక్ష్యాల వైపు పరుగులు తీస్తూ కాంట్రాక్టు కార్మికులకు ఏం జరుగుతుందో,అసలు ఓబిల్లలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో చూసే పరిస్థితి గానీ, ఆలోచించే టైం గాని ఉండడం లేదని మండి పడ్డారు.ఉత్పత్తి, లాభాలు ఇదే ఇప్పుడు సింగరేణిలో అధికారుల నుండి వచ్చే మాటలు. యాజమాన్యం చేస్తున్న ఉత్పత్తి, లాభాల వేటలో కాంట్రాక్టు కార్మికులు బలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి ఓబిలలో భారత్ బెంజ్ వాహనాలను నడపడానికి పర్మిషనే లేదు. అయినా కూడా జివిఆర్ యజమాన్యం ఎలా ఆ వెహికిలను ఓబిలలో నడుపుతుందని వారు ప్రశ్నించారు.అధికారుల అనుమతి లేకుండా 10 నుండి 20 వెహికల్ నడుస్తున్నాయా అని వారు ప్రశ్నించారు.అంతే కాకుండా జరిగిన ప్రమాదంలో గాయపడిన శ్రీకాంత్ కు 30 లక్షల నష్టపరిహారం అలాగే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం, అతను పూర్తిగా కోలుకునే వరకు ప్రతినెల వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయిన వాల్వో డ్రైవర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, సరైన ట్రీట్మెంట్ అందించకపోయిన, తనకు నష్టపరిహారం చెల్లించకపోయిన అతడు కోలుకునే వరకు వేతనం చెల్లించకపోయినా అన్ని ఓబీల కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటానికి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపడతామని వారు హెచ్చరించారు.

# శశికాంత్‌నగర్‌లో ఆగని అక్రమ షెడ్డు నిర్మాణం

**నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు**

**సర్కిల్ ఆదాయంపై శుద్ధి లేని అధికారులు**

**1200 గజాల్లో భారీ కమర్షియల్ షెడ్డు నిర్మాణం**

**జిహెచ్ఎంసి ఆదాయానికి లక్షల్లో గండి**







కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి14:కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శశికాంత్ నగర్ లో సుమారు 1200 గజాల స్థలంలో అక్రమంగా భారీ కమర్షియల్ షెడ్డు నిర్మాణం చేపడుతున్న సర్కిల్ అధికారులు అడ్డుకోక పోవడం పట్ల స్థానిక డివిజన్ ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరును తప్పుపడుతున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు 1200 గజాల్లో భారీ కమర్షియల్ నిర్మాణం జరుగుతున్న అడ్డుకోవడంలో అధికారులు ఎందుకు జంకుతున్నారని,సామాన్యులకు ఒక న్యాయం,పలుకుబడి,పరపతి ఉన్న వాళ్లకు ఒక న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు.మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సబబని అంటున్నారు.కాలనీలో జనవాసాల మధ్య నిర్మిస్తున్న ఈ భారీ అక్రమ కమర్షియల్ షెడ్డు వల్ల స్థానికంగా ఎన్నో సమస్యలు తలెత్తుతాయని వాటికి ఎవరు బాధ్యత వహిస్తారని పుర ప్రజలు నిలదీస్తున్నారు.వెకట్ ల్యాండ్ టాక్స్ (విఎల్టి) సైతం చెల్లించని సుమారు 1200 గజాల్లో కమర్షియల్ షెడ్డును ఎలా ప్రోత్సహిస్తారని అధికారుల పనితీరు తప్పుబడుతున్నారు. తమకు అందాల్సిన ముడుపులు తీసుకొని జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆదాయంపై దృష్టి పెట్టరా అని నిలదీస్తున్నారు.నోటీసులు ఇచ్చినా యదేచ్ఛగా పనులు జరుగుతున్నాయంటే అధికారుల పని తీరును శంకించాల్సి వస్తుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరుతున్నారు.

# వన్నె తగ్గిన బంగారం.. రోజుకింత దిగొస్తున్న పుత్తడి ధరలు

**వన్నె తగ్గిన బంగారం.. రోజుకింత దిగొస్తున్న పుత్తడి ధరలు**

**హైదరాబాద్‌లో ఒక్కరోజే 10 గ్రాములు రూ.660 డౌన్**

**రూ.62,180 వద్ద 24 క్యారెట్ గోల్డ్ రేటు**

**గత వారం రోజుల్లో రూ.1,050 పతనం**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: బంగారం ధరలు క్రమేణా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం రోజులుగా దిగొస్తున్న రేట్లు.. బుధవారం భారీగా క్షీణించాయి. దీంతో హైదరాబాద్‌లో తులం ధర రూ.63 వేల దిగువకు చేరింది. ఈ ఒక్కరోజే 24 క్యారెట్ పసిడి విలువ 10 గ్రాములు రూ.660 క్షీణించి రూ.62, 180 వద్ద నిలిచింది. 22 క్యారెట్ పుత్తడి రేటు కూడా 600 పడిపోయి రూ.57,000లుగా నమోదైంది. ఈ క్రమంలోనే గడిచిన వారం రోజుల్లో 22 క్యారెట్ గోల్డ్ ధర రూ.1,000, 24 క్యారెట్ రూ.1,050 కోల్పోయినట్టైంది. ఢిల్లీలోనూ ఇదే వరుస కొనసాగుతున్నది. బుధవారం స్పాట్ మార్కెట్‌లో రూ.750 క్షీణించి 24 క్యారెట్ పుత్తడి ధర రూ.62,350కి పరిమితమైంది. దేశీయ మార్కెట్‌లో క్షీణించిన డిమాండ్‌కుతోడు అంతర్జాతీయ విపణిలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు.. బంగారాన్ని వెలవెలబోయేలా చేస్తున్నాయి. అంచనాలను మించి అమెరికా ద్రవ్యోల్బణం పెరగడం.. పుత్తడి ధరలకు సెగ పెడుతున్నదని ట్రేడింగ్ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం జనవరిలో 3.1 శాతంగా ఉన్నది. నిజానికి 2.9 శాతానికి దిగొస్తుందని ఊహించారు. కానీ ఆశించిన స్థాయిలో తగ్గకపోవడంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లకు కోత పెడుతుందనుకున్న ఫెడరల్ రిజర్వ్.. మరికొంతకాలం కీలక వడ్డీరేట్లను అధిక స్థాయిలోనే ఉంచవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామం గోల్డ్ నుంచి మదుపరుల పెట్టుబడులను దూరం చేస్తున్నది. మరోవైపు కోమెక్స్ స్పాట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం విలువ 2వేల డాలర్ల దిగువకు పడిపోయింది. 1,995 డాలర్లు పలికింది. గత ముగింపు కన్నా ఇది 26 డాలర్లు తక్కువ. ఈ స్థాయికి పతనమవడం డిసెంబర్ నుంచి ఇదే తొలిసారి. వెండి ధరలూ పతనం దిశగానే నడుస్తున్నాయి. బుధవారం హైదరాబాద్‌లో కిలో ధర రూ.1,500 క్షీణించి రూ.75,500 వద్ద స్థిరపడింది. ఢిల్లీలోనూ రూ. 1,400 దిగి రూ.74,000లుగా నమోదైం ది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్సు 22.82 డాలర్లుగా ఉన్నది. ఇండస్ట్రీ వర్గాల నుంచి డిమాండ్ లేకపోవడం కూడా మార్కెట్‌లో ధరల క్షీణతకు ఓ కారణమేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



## పోచమ్మ బోనాలతో ప్రారంభమైన తంగళ్ళపల్లి సమ్మక్క-సారలమ్మ జాతర

**సమ్మక్కసారలమ్మలను వనప్రవేశం చేసిన గ్రామస్తులు**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో 21-02-2024 నుండి 24. 02.2024 వరకు తంగళ్ళపల్లి లో జరగబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బుధవారం రోజున తంగళ్ళపల్లి మాజీ తాజా గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి-శ్రీకాంత్ ఇంటి నుండి పోచమ్మ తల్లికి మొదటి బోనం బయలుదేరడం జరిగింది, అదేవిధంగా సమ్మక్క-సారలమ్మ పూజారుల గృహాల నుండి కూడా బోనాలు బయలుదేరడం జరిగింది.బుధవారం రోజున గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి బోనాలు చెల్లించి, గ్రామం నుండి సమ్మక్క- సారలమ్మలు వనప్రవేశం చేయడం జరుగును,కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని, మొక్కులు చెల్లించుకొని అమ్మవార్ల ఆశీస్సులు పొందగలరని ఈరోజు సాయంత్రం మేడారం నుండి తెచ్చిన కంకవనం,పూజా సామాగ్రి కోయ దొరలచే తంగళ్లపల్లి గ్రామం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఉన్న గుహలలో దేవతా మూర్తులతో పాటు వనప్రవేశం చేయడం జరిగిందని తంగళ్లపల్లి సమ్మక్క,సారలమ్మ కమిటీ సభ్యులు తెలిపారు.




## ఉప్పరపల్లి అంగన్వాడిలో అక్షరాభ్యాసం

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 : చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామంలో వసంత పంచమి సందర్భంగా పోషణ అభియాన్ లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ టీచర్ రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.





## లార్డ్స్ ఒలంపియాడ్‌లో వసంత పంచమి వేడుకలు

బాలాపూర్ , వార్త మిర్రర్ : బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో " వసంత పంచమి" వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో, సరస్వతీ దేవి సన్నిధిలో , వేద పండితుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లార్డ్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ సరస్వతీ దేవి ఆశీస్సులు పొంది, విద్యార్థులందరూ విద్యలో రాణించాలని కోరారు... లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ చిన్నారులందరినీ " వసంత పంచమి" సందర్భంగా ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదాద్రిలో ఫిబ్రవరి 16న రథసప్తమి వేడుకలుబీ

### స్వర్ణరథంపై ప్రత్యేక అలంకరణతో

### ఊరేగనున్న లక్ష్మీనరసింహస్వామి, అమ్మవారు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి దివ్య క్షేత్రంలో మాఘమాసంలోని శుక్ల పక్షంలోని ఏడవ రోజు సప్తమి తిథిని రథ సప్తమిగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం రథసప్తమి ఫిబ్రవరి 16వ తేదీన వస్తుంది. రథసప్తమి పర్వదినాన శ్రీమహావిష్ణువుకు సంబంధించిన ప్రసిద్ధ ఆలయాలలో ఘనంగా వేడుకలు జరగనున్నాయి. ఇప్పటికే తిరుమల స్వామివారికి ఫిబ్రవరి 16వ తేదీన రథసప్తమి వేడుకలు నిర్వహిస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో రథసప్తమి సందర్భంగా వేడుకలను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన శుక్రవారం రథసప్తమి సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వేడుకలను ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రథ సప్తమి నాడు స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నారు. రథ సప్తమి సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని, అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకృతులను చేసి సూర్యప్రభ వాహనంపై ప్రత్యేక అలంకరణ చేసి, ఉదయం 6:40 నిమిషాలకు స్వామివారి ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగింపు చేయనున్నారు. ఆపై చతుర్వేద పారాయణం నిర్వహించనున్నారు. అంతేకాదు రథసప్తమి విశిష్టత విశధికరించి భక్తులందరికీ చెప్పనున్నారు. అదే రోజు రాత్రి 7 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని అమ్మవారి సమేతంగా స్వర్ణ రథంపై ఆలయ తిరుమల వీధులలో ఊరేగింపు నిర్వహించారు.. సేకరణవార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్




## వనస్థలిపురం ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన కాశిరెడ్డి

### ఏసీపీ కాశిరెడ్డిని సన్మానిస్తున్న టీపీసీసీ

### ప్రధాన కార్యదర్శి చిలుక మధు సూదన్ రెడ్డి

ఎల్బీనగర్ ,14 ఫిబ్రవరివనస్థలిపురం నూతన ఏసిపి (అసిస్టెంట్ కమీష్ నర్ ఆఫ్ పోలీస్) గా నియమితులైన కాశీరెడ్డి బుధవారం వనస్థలిపురం ఏసీబీ కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం ఏసీపీగా పనిచేసిన భీమ్ రెడ్డి బదిలీపై వెళ్లిపోయారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏసీపీ కాశిరెడ్డిని బుధవారం టి పి సి సి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. గతంలో ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన తనకు ఈ ప్రాంత ప్రజలతో పాటు సమస్యల పట్ల కూడా అవగాహన ఉందని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని కాశిరెడ్డి తెలిపారు. శాంతియుత వాతావరణం కోసం పోలీసులకు, రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు , కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు సహకరించాలని కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి దంపతులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :

నూతన వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి దంపతులు మరియు సుధా గాని హరి శంకర్ గౌడ్. ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన కానుగు జాంగిర్ గౌడ్ కుమారుని వివాహ రిసెప్షన్ రాయగిరిలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ ఫంక్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకులకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి గ్రామ ఉపసర్పంచ్ రేపాక స్వామి ఎంపీటీసీ రేపాక మౌనిక మహేందర్ పిఏసిఎస్ డైరెక్టర్ కానుగ బిక్షం, బొట్టు రాజు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు

### ఆంగ్ల ప్రయోగ పరీక్షకు తప్పక హాజరు కావాలి

### కళాశాల ప్రధానోపాధ్యాయురాలు - మాతేశ్వరి

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 14 క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల16 రోజున ఆంగ్ల ప్రయోగ పరీక్ష 19 రోజున పర్యావరణ విద్య పరీక్ష,వార్షిక పరీక్షలలో భాగంగా నిర్మించబడును.కావున ఈ పరీక్ష రాయని యెడల మిగతా అన్ని సబ్జెక్టులు పాసైనప్పటికీ, ఫెయిల్ అయినట్లే పరిగణిస్తారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి తప్పక హాజరు కాగలరు. గత సంవత్సరం నైతికత, మానవ విలువలు, పర్యావరణ పరీక్ష రాయని ప్రస్తుత ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు కూడా నైతికత మానవ విలువలు పరీక్ష ఫిబ్రవరి 17, పర్యావరణ విద్య ఫిబ్రవరి 19న తప్పనిసరిగా రాయవలెను. కళాశాల ప్రధానోపాధ్యాయురాలు మాదేశ్వరి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.



## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి. సి ఐ టి యు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 14

ఫిబ్రవరి16నదేశవ్యాప్తంగాజరుగుతున్నదేశవ్యాప్తసమ్మె,గ్రామీణబందునుజయప్రదం చేయాలనిగ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాధారపు మల్లేశం లు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్మికుల హక్కుల సాధన కోసం సమ్మెకు సంబంధించిన డిమాండ్లతో కూడిన ప్రచార గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్రానికి పూర్వమే అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు చట్టాలు లేకుండా,హక్కులు లేకుండాచేస్తుందన్నారు కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలుచెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని,కేంద్ర స్కీములకు బడ్జెట్ తగ్గించద్దని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలను చెల్లించాలన్నారు, కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్లల్లో కనీస వేతనాల జీవోలను సవరించాలని 2021 లో విడుదల చేసిన 5 కనీస వేతనాలు జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వ్యవసాయ రంగం పై 80 శాతం మంది రైతులు ఆధారపడి జీవనాధారం కొనసాగిస్తుండగా ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను కల్పించే విషయంలో మొండిగా వ్యవహరిస్తుందని వెంటనే మద్దతు ధర ఎంఎస్పిని నిర్ణయించాలని,దేశంలోఅమలవుతున్న కనీసపెన్షన్లకు10,000 వేల రూపాయలు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి16 న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ బందులకు మండలంలోని అన్ని కార్మిక సంఘాల వారు ఐక్యంగా పాల్గొని పోరాడాలని,కార్మిక చట్టాలనుసాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సింగారపువెంకటేశం,మండల నాయకులు సల్లఐలయ్య,మాసంపల్లి కృష్ణ,టైల్స్ యూనియన్ మండల అధ్యక్షులు బాతరాజు శ్రీనివాస్,మండల నాయకులు బోయ యాదయ్య,కంచి అంజయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మండల కార్యదర్శి పోలేపాక లలిత,వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి స్వామి,పోలేపాక రాములు,పల్లెర్ల శ్రీశైలం,పోలేపాక శ్రీరాములు,పరిగే లక్షమమ్మ,బానుసుధ,తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లాలో రైతుబంధు సగం కూడా పూర్తికాని చెల్లింపులు

### సర్కార్ తీరుపై బిఆర్ఎస్

### జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆగ్రహం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు పథకం తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఏటా రెండు సార్లు ఎకరాకు రూ. 5వేల చొప్పున పెట్టుబడి సాయం డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేసేది. ఎకరా నుంచి మొదలుకొని అర్హులు అందరికీ ఇచ్చేది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏటా ఎకరాకు రూ. 15వేల సాయం చేస్తామని హామీ ఇచ్చింది. అంతేకాకుండా కౌలు రైతులకు కూడా వర్తింపజేస్తామని వాగ్దానం చేసింది. అది కూడా డిసెంబర్ 9వ తేదీన ఇస్తామని ప్రకటించింది. కానీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సీజన్‌కు ఏటా రూ. 5వేలు జమ చేసినట్లే ఇస్తామని ప్రకటించింది. కొత్త నిబంధనలు రూపొందించలేదనే సాకుతో రైతుబంధును రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు ర్యాకల శ్రీనివాస్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పాత పద్ధతి ప్రకారం ఇచ్చే డబ్బులు కూడా ఇవ్వడం లేదు ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రైతులకు రైతుబంధు పడడం లేదు.! గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంట పెట్టుబడి సాయం సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ అయ్యేది వ్యవసాయానికి ఏ ఇబ్బంది లేకుండేది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సేవ చేస్తామని చెప్పి ఇప్పుడు నట్టేట ముంచుతుందని అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్




## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు అభ్యర్థుల తొలి జాబితా విడుదల

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆంధ్ర ప్రదేశ్ కడప క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించారు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వరు మల్లికార్జున ప్రధాన కార్యదర్శి నీలూరి రుషింగప్ప, ఆదేశాల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాలరావు, ఆధ్వర్యంలో జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ పార్లమెంటు అభ్యర్థులను ప్రకటిస్తున్నట్టు తెలిపారు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ, తెలంగాణ పార్లమెంటు అభ్యర్థులుగా నిజామాబాద్ పార్లమెంట్, అభ్యర్థిగా కామన్ వారి విఠల్, భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా. సంగిశెట్టి పరమేష్, మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా ఐటిపాముల విజయ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా రత్నం సుదర్శన్ నేత, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థిగా పుండూరు యుగంధర్, నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా తీరం దాసు వేణుగోపాలరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీరం దాసు వేణుగోపాలరావు మాట్లాడుతూ అన్ని పార్టీల కంటే జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ అభ్యర్థులను ప్రకటించిందని నేటి నుంచే నియోజకవర్గాల్లో విస్తృతస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలను కలుస్తూ ప్రచారం ప్రారంభించాలని గెలుపు దిశగా పయనించాలని కోరారు.



## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బుధవారం రోజు పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు వీరి అనుచరులు పాల్గొన్నారు.



## స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో వైభవంగా వసంత పంచమి వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిరామంతపూర్ లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో వసంత పంచమి వేడుకలను వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సరస్వతి దేవి పటానికి పూలమాలలు వేసి విద్యార్థులందరి చేత ప్రత్యేక పూజలు చేయించారు. సందర్భంగా విద్యార్థులు అందరూ ఆలపించిన సరస్వతి శ్లోకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత విద్యలు అభ్యసించి. సరస్వతి దేవి కటాక్షం పొందాలని. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి విద్యావంతులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి , మానస, అబ్బాస్, చంద్రశేఖర్, కృష్ణవేణి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాప్రా బిఆర్ఎస్ నాయకులు

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి14:తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు బిఆర్ఎస్ నాయకులు క్యాడర్ సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమల పరమేశ్వర్ రెడ్డి,టీపీసీసీ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్ లు అన్నారు.కాప్రా డివిజన్ నుంచి సుమారు రెండు వందల మంది బిఆర్ఎస్ నాయకులు స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అనేది ఉండదన్నారు.అవినీతి,అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని సుమారు 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని వారు విమర్శించారు.ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో బీఆర్ఎస్ ఖాళీ అవుతోందని,కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా కాప్రా డివిజన్ నుండి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు.బిఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యులు మచ్చ శ్రీకాంత్ గౌడ్,మైనారిటీ ప్రెసిడెంట్ ఎండీ.ఆలి,బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రదీప్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిజీ.సోమనాథ్,జాయింట్ సెక్రెటరీ మధు కుమార్,కార్యకర్తలు గజెందర్ రావు,నరేందర్,నర్సింహ,శ్రీకాంత్ చారి, మహేష్, అనిత, శిరీష, సౌజన్య, వసంత, రుపా,అంజమ్మ,మదు,సుగుణ, శభిర్,శంకర్,మూర్తి,యాసిన్, రసిద్, కిరణ్, రాజు, భగత్, పద్మ, బిక్షపతి, హరీష్, చంద్రయా,రెహమాన్,ముర్తుజా లతోపాటు దాదాపుగా 150 మంది కార్యకర్తలు,మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొత్త అంజిరెడ్డి,కంసాని సీతారాం రెడ్డి,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోరు నీరు ఎండిపోవడంతో ట్యాంకర్ ద్వారా నీటిని పడ్తున్న తిమ్మాపురం రైతు:-కొమిరెల్లి నరెందర్ రెడ్డి



ఆత్మకూరు(ఎం) వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 : యాదాద్రి భువ నగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో బోర్ లో నీరు లేకుండా ఎండిపోవడంతో పొట్ట కొచ్చిన వరిచేనుకు కిరాయి ట్యాంకర్ సహాయంతో పొట్టకు వచ్చిన వరి పొలాన్ని పారపెడుతున్న రైతు కొమురెల్లి నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా నరెందర్ రెడ్డి మాట్లాడుతూ.. భూమిలో నీరు వరి నారు పొసే సమయంలో నీరు ఉన్నంది అందువలన వరినాటు వేసినాను. ఇంత తొందరగా నీరు తగ్గిపోతదని ఊహించలేదు అని అన్నారు. ఈసారి వర్షాలు మోస్తరుగా కురియడంతో నీటి సమస్య రాదని అనుకున్నాము కానీ నీటి సమస్య వచ్చింది అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆర కిలోమీటరు పరిధిలో పల్లెర్ల గ్రామానికి చెందిన చెన్నరాయా చెరువు ఉన్నను బోరుబావిలోకి నీటి సరఫరా లేదు. అని అన్నారు.పొట్టకు వచ్చిన వరిచేను నెలవరకు నీటిని ట్యాంకర్ ద్వారా పెట్టి పొలం పారించాలని ట్యాంకర్ కిరాయిలు భరించడం చాలా కష్టంగా ఉంది అని అన్నారు. తిమ్మాపురం గ్రామంలో చాలామంది రైతులకు చెందిన వరిచేన్లు ఎండిపోడం జరిగింది అని తెలిపారు. వరిచేన్లు ఎండిపోయిన రైతులను ప్రభుత్వ అదుకోవాలనీ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.



## యాట ప్రవీణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కెహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

ఆత్మకూరు (ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో కెహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో యాట ప్రవీణ్ కుటుంబానికి 20,000/-ల రూపాయలు ఆర్థిక సహాయం తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి అందజేశారు. యాట ప్రవీణ్ కి గత సంవత్సరం అనారోగ్యం పాలై చికిత్స పొంది ఆరోగ్యం కుదిటపడిన ప్రస్తుత తన ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కొప్పుల హరిదీప్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ రామనర్సయ్య గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షురాలు చంద్రకళ మహిళ అధ్యక్షురాలు దండు మంజుల యూత్ అధ్యక్షులు యాట మల్లికార్జున్ మండల నాయకులు ఏనుగు మధుసూదన్ రెడ్డి నాగయ్య మంగ శ్రీను కొమ్ము ముత్తయ్య జనపాల శేఖర్ కొమ్ము మత్యగిరి సంతోష్ లింగస్వామి యాకుబ్ పాషా శశి సంపత్ మచ్చగిరి అజయ్ జానీ ప్రసాద్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పలుగ్రామాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఇంచార్జీ ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఇంచార్జీ ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ. బుధవారం రోజున పల్లెర్ల,కూరెళ్ళ, తుక్కాపురం గ్రామాల్లో కూలీలు పనిచేసే ప్రదేశానికి వెళ్లి పనులను పరిశీలించారు.అనంతరం పల్లె పకృతి వనాలను, గ్రామ నర్సరీలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు, కూలీలతో మాట్లాడారు.272/-రూ,, ల కూలీ వచ్చేవిదంగా పనులను కూలీలకు కల్పించాలని, కూలీలు కూడా కొలతల ప్రకారం పనులు చేసి గరిష్ఠ వేతనం అందుకోవాలని తెలిపారు. పనిచేసే ప్రాంతానికి సరిపడా మంచినీరు సమకూర్చుకోవాలనీ అన్నారు. కూలీలు పనిచేసిన తర్వాత పేస్లిప్పులు ఇవ్వాలని కూలీలు కోరారు. కంప్యూటర్ ప్రాబ్లమ్ వలన అందిచలేక పోయామని త్వరలో అందిస్తామని అన్నారు. వీరి వెంటా ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు, వాచర్లు,మేట్లు, కూలీలు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పిర్జాధిగూడ ఎం కన్వెన్షన్ లో దేవిరడ్డి నర్సారెడ్డి కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 : యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం అల్లం దేవి చెరువుకు చెందిన దేవిరెడ్డి నర్సిరెడ్డి కూతురు వివాహం బోడుప్పల్ పిర్జాధిగూడ ఎం కన్వెన్షన్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.




## బదిలీపైన వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ ఎం ఇందిరా ని సన్మానించిన మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో బుధవారం రోజు బదిలీపై వచ్చి ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం ఇందిరాకి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానం చేసిన ఎంపిఓ కిషన్,ఉపాధి హామీ ఏపీఓ అరుణ కుమారి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్వంగపల్లి మహేందర్,టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేశ్ గౌడ్ పాల్గొన్నారు. మండల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీఓనీ కోరారు.



## మర్యాద పూర్వకంగా జడ్పీ చైర్మన్ ని కలిసిన నూతన జిల్లా పరిషత్ సీఈఓ మరియు డిప్యూటీ సీఈఓలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిని బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసిన నూతన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యన్.శోబా రాణి, మరియు ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డిలు.



## ఎల్వెర్తి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 14: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి.. సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సరస్వతి దేవి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి విద్యార్థి పై ఉండాలని, చదువులో బాగా రాణించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, పద్మజా రెడ్డి ఉన్నారు.




## బియస్పీ అధినేత ఆర్ఎస్పీ అక్రమ అరెస్టు అప్రజా స్వామికం : జిల్లా ఇంచార్జీ ఉప్పల జహంగీర్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :

బహుజన్ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని అరెస్టును నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పటు జరిగింది.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి ఉప్పల జహంగీర్ మాట్లాడుతూ ..నిన్న మంగళవారం అర్ధరాత్రి సమయంలో చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో ఆర్ఎస్ఎస్ , బిజెపి గుండాలు చర్చిని కూలగొట్టి క్రిస్టియన్ మైనారిటీ దళితులపై దాడి చేశారని గుర్తు చేస్తూ. ఆర్ఎస్ఎస్ , బిజెపి గుండాల దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న బియస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పోలీసులు అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయడం కాంగ్రెస్ ద్వంధ వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు.మత స్వేచ్ఛ కలిగిన సెక్యులర్ దేశంలో క్రిస్టియన్ మైనార్టీ చర్చిలను కూలగొట్టడం మైనార్టీలు, దళితులపైన ఆర్ఎస్ఎస్ , బిజెపి గుండాలు దాడి చేస్తే ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు.



## జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన ఎస్ ఆర్ నల్గొండ విద్యార్థులు

నల్గొండ వార్త మిర్రర్:నల్లగొండ కళాశాల స్థాపించిన నాటి నుంచి పోటీ పరీక్ష ఏదైనా అన్నింటా మెరుగైన ఫలితాలు సాధిస్తున్న ఎస్ ఆర్ నల్లగొండ విద్యా సంస్థలు ఈసారి జేఈఈ మెయిన్స్ సెషన్ -1 లో కూడా సత్తా చాటింది. తాజాగా సోమవారం విడుదలైన జేఈఈ సెషన్ -1 ఫలితాల్లో ఎస్ ఆర్ నల్గొండ సెకండ్ ఇయర్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి విజయ పరంపరను కొనసాగిచా%శీ%రు. కళాశాలకు చెందిన బొల్లా అక్షత రెడ్డి 94.09 పర్సంటైల్ సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. అదే విధంగా మంచుకొండ వైశాలి 92.96, జీడిమాదల వర్ష 88.58, వీరమళ్ళ యోగేష్ 84.61, భూషిపాక సౌదామిని 80.55 పర్సంటైల్ పొంది అత్యున్నత ప్రతిభ కొనసాగించారు. వీరిని మంగళవారం ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదా రెడ్డి, డైరెక్టర్ సంతోశ్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 42 మంది విద్యార్థులు మెయిన్స్ పరీక్ష రాయగా అందులో 25 మంది విద్యార్థులు అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు.పోటీ పరీక్ష ఏదైనా ఎస్ఆర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ మేనేజ్మెంట్ సలహాలు, సూచనలు తో పాటు ఉత్తమ అధ్యాపక బృందం, క్రమ శిక్షణ కలిగిన విద్యార్థుల వల్లే ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆయన పుష్పగుచ్ఛమ్ ఇచ్చి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు రాజశేఖర్ రెడ్డి, కమలాకర్ అరుణ్ కుమార్, ఏఓ సరితా రెడ్డి, అధ్యాపకులు నాగేశ్వర్ రావు, నాగబాబు, ప్రవీణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ సబ్ డివిజన్ నూతన డి.యస్.పి గా బాధ్యతలు స్వీకరించిన కె.శివరాం రెడ్డి



నల్గొండ వార్త మిర్రర్:నల్లగొండ సబ్ డివిజన్ లో పనిచేస్తున్న యం.శ్రీదర్ రెడ్డి సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ డివిజన్ కి బదిలీ చేయగా ఆయన స్థానంలో యాదాద్రి,రాచకొండ ఏ.సి.పి గా పనిచేస్తున్న కె.శివరాం రెడ్డి నల్లగొండ సబ్ డివిజన్ డిఎస్పీ గా కేటాయించగా నేడు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.



## కాంగ్రెస్ లో చేరిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు

వార్త మిర్రర్ శంషాబాద్పలువురు బి ఆర్ఎస్ నాయకులు బుధవారం మండల పరిధిలోని చౌదరిగుడా కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 50 మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను లచ్చి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఏర్పడి 60 రోజులు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి సొంతమని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే నాలుగు గారెంటీలను ప్రజలకు అందించడం జరిగిందని మారుగా నెలరోజుల వ్యవధిలో మరో రెండు పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అనేకమైన సంక్షేమ పథకాలను అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ హతమవుతుందని టిఆర్ఎస్ ఎన్నికల్లో ఇంటికి పోవడం ఖాయం అని తర్వాత పార్టీ కనుమరుగు కావడం ఖాయమని తెలిపారు ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని అందుకే చాలామంది నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఏం లింగం తదితరులు చేరారు ఈ కార్యక్రమంలో చౌదరిగుడా కాంగ్రెస్ నాయకులు పొగాకు మల్లేష్ ఎం కుమార్ ఎం రాజు గంగారావు ప్రభాకర్ మల్లేష్ మహేష్ ముత్యాలు సురేష్ దుర్గం భాయ్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



## శంకర్‌పల్లి నూతన కమిషనర్ జి శ్రీనివాస్ కు స్వాగతం పలికిన మున్సిపల్ సిబ్బంది

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 14: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మునిసిపల్ నూతన కమిషనర్ జి శ్రీనివాస్ బుధవారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పాత కమిషనర్ జ్ఞానేశ్వర్ కు మునిసిపల్ సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ అంజనీకుమార్, ఆర్ఐ జయరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, వార్డు అధికారులు వీరకుమార్, నర్సింలు, చంద్రశేఖర్, మహేందర్, ప్రదీప్ రెడ్డి, సత్తయ్య, శంకరయ్య, వినోద్ కుమార్, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అనూష, కృష్ణవేణి, ఆఫీస్ బిల్ కలెక్టర్లు ఉన్నారు.



## 16న దేశవ్యాప్త సమ్మె - గ్రామీణ బందు సమ్మె కరపత్రాల ఆవిష్కరణ

### కత్తుల లింగస్వామితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండల కరపత్రాల ఆవిష్కరణ కేంద్ర బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఫిబ్రవరి 16న జరుగు "దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ బందు"ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. బుధవారం నాడు చిట్యాల మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రజలకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ఇబ్బందుల పాలు గురిచేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రవాణా రంగంలో రైల్వే రోడ్డు విమానాలు మరియు సహజ వాయువులు బొగ్గు మైనింగ్ ఓడరేవులను అలాగే ఎల్ఐసి టెలికాం ఇంకా అనేక ప్రభుత్వ రంగాలను మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలోని పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేయగా రైతాంగమంతా ఏకమై దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా సంవత్సరం కాలం పాటు రైతులు చారిత్రాత్మక పోరాటం చేసి మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి కొట్టారని కార్మిక రంగాన్ని దెబ్బతీసి కార్మికుల హక్కులను కాలరాస్తూ స్వతంత్రానికి ముందు కార్మికులు కొట్లాడి సాధించుకున్నటువంటి కార్మిక హక్కులను 47 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను తిరిగి చీకటి రోజుల్లోకి నెట్టి కార్మికులతో వెట్టిచాకిరి చేయించే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు పని దొరకాలని ఉద్దేశంతో వామపక్షాలు యూపీఏ 1 గవర్నమెంట్ లో పోరాడి సాధించుకున్నటువంటి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని గ్రామీణ ఉపాధి పథకాన్ని వంద రోజుల నుండి 200 రోజులకు పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొలతలు లేకుండా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీకి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరించినటువంటి విధానాల వల్ల దేశం 150 లక్షల కోట్ల అప్పుల్లో కూలిపోయి దివాలా తీసింది అని బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వాటి నుండి ప్రజల దృష్టి మరల్చడం కోసం ప్రజల మధ్య వైశాల్యాలు సృష్టించి మత విద్వేషాలు రెచ్చగొట్టి మతోన్మాదాన్ని పోషిస్తుందని తద్వారా తిరిగి మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 నుండి ఫిబ్రవరి 16వ తేదీ వరకు వివిధ రూపాల్లో కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించి తద్వారా దేశ రాజ్యాంగాన్ని లౌకికవాదాన్ని రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జిట్ట నగేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు రెడపాక మల్లయ్య, సిరిపంగి యాదయ్య, హెచ్చు సైదులు, మేడి శంకరయ్య, మాంకాళి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 14: ( వార్త మిర్రర్ న్యూస్): అంబర్ పేట్ నియోజకవర్గ పరిధి నల్లకుంట నిత్య జనగణమన కేంద్రంలో జ్ఞాన సరస్వతి దేవి జన్మ దినోత్సవమైన వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లైఫ్ కోచ్ డా. షాలిని జాదవ్, అతిథిగా యోగ కోచ్ శారద హాజరయ్యారు. జెండా కేంద్రంలో అలంకరించిన సరస్వతీ మాత చిత్రపటానికి పూజ చేసి అమ్మవారిని స్తుతించారు. శాలిని జాదవ్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. శాలిని జాదవ్ ను ఎడ్యుకేషనల్ ఎక్స్ పర్ట్ డిఎన్ రావు శాలువాతో సన్మానించారు. ఆమె వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలిని జాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, విద్యా, ఆరోగ్య, సామాజిక అంశాల సమకాలీనత గురించి చర్చించారు.ప్రతి హృదయం బద్దలైన రోజు ఇది: సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ శాలిని జాదవ్ 2019 వ సంవత్సరం ఫిబ్రవరి 14 వ తేది గుర్తొస్తే ప్రతి భారతీయుడి గుండె బరువెక్కుతుందని సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ శాలిని జాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఆర్ పిఎఫ్ కాన్వాయ్ లక్ష్యంగా కాశ్మీర్ లోని పుల్వామా సమీపంలో సూసైడ్ బాంబర్ కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 40 మంది జవాన్లు అమరులయ్యారు. ఈ వార్త విన్న ప్రతి ఒక్కరి హృదయం బద్దలైంది. జైషే మహ్మద్ చేసిన ఈ మారణహోమంతో యావత్ భారతావని కళ్లు చెమర్చాయి. ఉగ్రమూకను, వారిని ఉసిగొల్పే పాక్ను ప్రపంచపటంలో లేకుండా చేయాలన్నంత కోపం ప్రతి ఒక్కరికీ వచ్చింది. కార్యక్రమంలో వందే ప్రజ శ్రీనివాస్, మిల్లెట్స్ యాక్టివిస్టు డా. పురం మాణిక్యం గుప్త, ఉపేంద్ర ప్రసాద్ దుబే, పురం బాలకృష్ణ పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి మండల జన్వాడ గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత
## ప్రార్థన మందిరం ముందు రోడ్డు విషయంలో తలెత్తిన గొడవ




శంకర్‌పల్లి: ఫిబ్రవరి 14: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధి జన్వాడ గ్రామంలో రోడ్డు వేస్తుండగా తలెత్తిన గొడవ చిలికి చిలికి గాలి వానలా మారింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకొగా పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు బుధవారం పెద్ద ఎత్తున మొహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. జన్వాడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో మంగళవారం సాయంత్రం రోడ్డు వేస్తుండగా వివాదం తలెత్తింది. ఒక వర్గానికి చెందిన ప్రార్థన మందిరం ముందు నుండి సిసి రోడ్డు పనులు జరుగుచుండగా కొద్దిగా స్థలం వదిలిపెట్టి రోడ్డు వెయ్యాలని వారు కోరగా, మరో వర్గం వారు స్థలం వదిలిపెట్టకుండా రోడ్డు వేస్తామని తెలపడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. మాట మాట పెరిగి గొడవకు దారితీసింది. చర్చి వద్ద పెద్ద రణరంగమే జరిగి ఒకరిపై, ఒకరు దాడి చేసుకున్నారు. రాళ్లు విసురుకోవడం, మూక దాడులు చేసుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. హనుమంతు గాళ్ళ రాజకుమార్, తొంట బిక్షపతి, న్యాలట కృష్ణ, కొల్లూరు బాలయ్య, అంతిగళ్ళ స్వామి, మద్దూరి ప్రభుదాస్, కొల్లూరి లావణ్య, అప్పగల్ల ప్రమీల, తొంట శ్రీజలకు గాయాలయ్యాయి. మరో వర్గం వారికి సైతం గాయాలైనట్లు గా సమాచారం. అయితే గొడవ సమాచారం అందుకున్న మోకిల పోలీసులు గ్రామానికి వెళ్లగా, గొడవ సద్దుమనగకపోవడంతో అదనపు బలగాలను రప్పించారు. రాజేంద్రనగర్ ఇన్చార్జి డిసిపి సాధన రష్మీ పెరుమాళ్, నార్సింగి ఏసిపి లక్ష్మీనారాయణ, మోకిల, శంకర్‌పల్లి, నార్సింగి సిఐలు వీరబాబు, వినాయక్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి లు గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. గొడవకు గల కారణాలను తెలుసుకొని ఇరు వర్గాలను సముదాయించారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు 144 సెక్షన్ విధించారు. డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టారు. గ్రామంలోకి కొత్తవారిని ఎవరిని అనుమతించలేదు. ఇరు వర్గాలను సముదాయించి శాంతి కమిటీ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. చర్చి వద్ద రోడ్డు విషయంలో తలెత్తిన గొడవ గురించి తెలుసుకున్న పలువురు జన్వాడ గ్రామాన్ని సందర్శించారు. జరిగిన విషయాన్ని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భీమ్ భరత్ గ్రామాన్ని సందర్శించి జరిగిన విషయాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇరు వర్గాల వారు శాంతియుత వాతావరణం లో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామంలో నిత్యం అన్నదమ్ముల కలిసిమెలిసి తిరిగేవారు మనస్పర్ధలకు అవకాశం లేకుండా మసులుకోవాలని అన్నారు. బిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన చేస్తున్న వారికి మద్దతు పలికారు. న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున ఒక వర్గం నేతలు శంకర్ పల్లి, మెహిదీపట్నం రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. దాంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.



## కట్లకుంట గ్రామంలో సిసి రోడ్లు పనుల ప్రారంభం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14 : వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి సూచనల మేరకు 5 లక్షల రూపాయలు ఈజీఎస్ నిధులతో మండలంలోని కట్లకుంట గ్రామంలో బర్ల సంజీవ్ ఇంటి నుండి మదర్ రవి స్థలం వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్ల భూమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, నాయకులు కొంద్ర గంగాధర్,నల్ల నారాయణరెడ్డి, కాటిపల్లి దశరథ్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిట్యాల నూతన తాహసిల్దార్ గా జి.కృష్ణ



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీలో తహసిల్దార్ గా ఉన్న జీ. దశరథ జనరల్ ఎలక్షన్ లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు చిట్యాల నుండి చందూరు కు బదిలీ కావడం జరిగింది . వారి హెూదాలో మల్కాజ్గిరి నుండి జి. కృష్ణ చిట్యాలకు తాహసిల్దార్ గా రావడం జరిగింది 14.2.2024 రోజు జి .కృష్ణ తాహసిల్దారు గా బాధ్యతలు చేపట్టడం జరిగింది



## శ్రీ మార్కండేయ స్వామి జాతర ప్రారంభం

సంస్థాన్ నారాయణపూర్ వార్తమిర్రర్ ప్రారంభోత్సవంతో భాగంగా ధ్వజారోహణంతో మొదలైంది. తదనంతరం శ్రీ మార్కండేయ స్వామి యొక్క అభిషేకం మరియు యజ్ఞాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు సుర పెల్లి కుచేల్, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, కార్యదర్శి, గుర్రం వెంకటేశం, కోశాధికారి ఏలే నరసింహ్మా, చిలుకూరి అంజయ్య, సోలాపురం వెంకటేశం,మేకని యాదగిరి, చెరుపల్లి లక్ష్మయ్య, కర్నాటి శ్రీనివాసులు, ఏలే ఉమాశంకర్,దోర్నాల బిక్షమయ్య, మిరియాల రాజరత్నం, పద్మశాలి కుల సంఘం సురపల్లి జెన్నయ్య, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, విడం వెంకటేశం,గుర్రం సత్యనారాయణ, చిలుకూరి శ్రీనివాసులు, భక్తులు, పాల్గొన్నారు.



## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల అధ్యక్షుడిగా రాపర్తి సురేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికొత్తపేటలోని శివాని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం అనంతరం నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిగ్రీ కళాశాలల నూతన అధ్యక్షుడిగా రాపర్తి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ నాయక్, కోశాధికారిగా రమేష్ బాబు, ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి రామారావు పూర్వ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడు రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రైవేటు డిగ్రీ కళాశాలపై ప్రభుత్వ చిన్నచూపు చూడొద్దని పేర్కొన్నారు, తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు, తక్షణమే ఆఫ్లైన్ క్యాంపస్ ఆపివేయాలని. బి బి ఏ, బి సి ఏ , బి ఎం ఎస్ కోర్సులకు సంబంధించి ఏఐసిటీ నుంచి మినహాయించాలని వారు తీర్మానం చేశారు.

## మన్నెగూడెం గ్రామంలో
## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల ఆనవాళ్లు



వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14:జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో బుధవారం రోజున తెల్లవారి జామున పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని కార్యాలయం ముందు శుద్ధ పూజలు చేసిన ఆడవాళ్లు కనిపించాయి. కార్యాలయం ముందు ముగ్గ వేసి ముగ్గులు కోడిగుడ్డు, నిమ్మకాయలు పెట్టారు. ఈ విషయంపై గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్, ఎంపీటీసీ చెన్నైమనేని రవీందర్ రావు, గ్రామ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఎవరో కావాలని విద్యార్థులను, విద్యార్థుల భయాందోళనకు గురి కావాలని ఉద్దేశంతో చేసిన పిచ్చి చర్య అని, ఎవరు భయపడవద్దని ఇలాంటి మళ్లీ పునరావృత్తం అయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జాతీయ చేతివృత్తుల
## ఐక్యవేదిక పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా
## ఐటిపాముల విజయ్ కుమార్ ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిజాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వరు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి నీలూరి రుషింగప్ప ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాలరావు మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా ఐటిపాముల విజయ్ కుమార్ ని ప్రకటించారు, వేణుగోపాలరావు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో యువతతో విజయ్ కుమార్ కు ఉన్న ఫాలోయింగ్. కుల సంఘాలతో. సంఘాల నాయకులతో. ఉన్న అనుబంధాన్ని. చేనేత ఐక్యవేదిక ద్వారా చేనేత రంగాన్ని బలోపేతానికి కృషిచేసిన తన పనితీరును చూసి. తాను చేసే సేవా కార్యక్రమాలని దృష్టిలో ఉంచుకొని. మల్కాజ్గిరి నియోజకవర్గం పై జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జెండా ఎగరవేయాలని లక్ష్యంతో ఒక చేనేత సామాజిక వర్గానికి చెందిన. ఐటిపాముల విజయ్ కుమార్ కు అవకాశం ఇచ్చామని తెలిపారు.

### డివిజనల్ పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రాఘవరావు



మిర్యాలగూడ, ఫిబ్రవరి 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారిగా ఎం.రాఘవరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నకల కమిషన్ నిర్దేశకాలతో జహీరాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారిగా పని చేస్తున్న ఆయన బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు. ఇప్పటివరకు ఉన్న డిఎల్పిఓ డి. ప్రతాప్నాయక్ యాదాద్రి జిల్లా చోటుప్పల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్పెషల్ ఆఫీసర్స్, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షించనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధు, జూనియర్ అసిస్టెంట్ గులాం అలీ, శ్రీకాంత్, దుర్గమ్మ, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్ కుమార్, రజియాబేగం తదితరులున్నారు.



## మిర్యాలగూడ ఒన్ టౌన్
## ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన దుర్గాప్రసాద్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పిఎన్ దుర్గాప్రసాద్ బుధవారం ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్స్పెక్టర్ గా ఉన్న పి. రాఘవేందర్ సైబరాబాద్ కామెషనరేట్ బదిలీ కాగా ఆయన స్థానంలో నల్లగొండ సీసీఎస్, కోదాడ సిఐగా పని చేసిన దుర్గాప్రసాద్ మిర్యాలగూడ ఒన్ టౌన్ కు బదిలీపై వచ్చారు. తోలుత ఎస్ఐలు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతి భద్రతలు నిర్వహిస్తామని, గంజాయి అరికట్టెందుకు తన వంతు కృషి చేస్తానాన్నారు.



## మిర్యాలగూడ టూ టౌన్
## సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా పిన్నెని నాగార్జున బుధవారం మధ్యాహ్నం బాధ్యతలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లాలో సైబర్ క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఆయన బదిలీ అయినా ఇన్స్పెక్టర్ ఎ. నర్సింహారావు స్థానంలో మిర్యాలగూడ 2 టౌన్ కి వచ్చారు. ఆయనకు ఎస్ఐలు, సిబ్బంది స్వాగతం పలికారు.

## మత్తు పదార్థాల మీద ఉక్కుపాదం మోపుతాం
### శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు
### మహిళా సంరక్షణ, సిబ్బంది సంక్షేమానికి
### ప్రాధాన్యం: రాచకొండ సీపీ తరుణ్ జోషి




వార్త మిర్రర్, మల్కాజ్గిరి :రాచకొండ కమిషనరేట్ నూతన కమిషనర్ గా తరుణ్ జోషి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండలో పని చేస్తున్న డీసీపీ, ఏసీపీ మరియు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా మరియు ప్రాణాపాయం కలిగించే తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరిత గతిన నేరనిరూపణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలను సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో రాచకొండ అదనపు కమిషనర్ గా పని చేసిన అనుభవంతో రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద సంపూర్ణ అవగాహన ఉందని, మూడు కమిషనరేట్లతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తామని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తామని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ప్రజలు నేర భయం లేకుండా ఉండాలంటే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర , డీసీపీ మల్కాజిగిరి పద్మజ, డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరం పై దాడి
## నలుగురిని అదుపులోకి తీసుకొన్న టాస్కోర్స్ పోలీసులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది కలసి వెళ్లి రైడ్ చేసి 04 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 7,600/- రూపాయలు, 04 మోటార్ సైకిళ్ళు 04 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని బెజ్జంకి పోలీసులకు అప్పగించగావారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ తనిఖీలలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జానకి రాంరెడ్డి,టాస్కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రగతిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14 రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జ్ఞాన స్వరూపిణి సరస్వతీ మాత జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతీ మాత విగ్రహాన్ని రూపొందించి, పూలమాలతో, వీణతో అలంకరించి, సరస్వతి ప్రార్ధన మధ్య పూజలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు సరస్వతీ మాత వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ సరస్వతి మాత కృపా కటాక్షము అందరిపై ఉండాలని విద్యార్థులను మనసారా దీవించారు. ఈ సందర్భంగా ఉచిత అడ్మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బాలె శేఖర్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న హైదరాబాద్ లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేద్దాం - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్



కోరుట్ల వార్తమిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14. తెలంగాణ రాష్ట్ర సాధనకై అలుపెరుగని పోరాటాల ద్వారా ఉద్యమాలు నిర్వహించి స్వరాష్ట్రం సాదించిన ఉద్యమాకారులతో కలిసి ఈనెల 17న హైదరాబాద్ హోటల్ సెంట్రల్ కోర్ట్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు.బుధవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పాత్రికేయులతో పేట భాస్కర్ మాట్లాడుతూ సాదించుకున్న తెలంగాణలో గత పాలకులు ఉద్యమకారులను విస్మరించారని వ్యతిరేకులకు అందలం ఎక్కించారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను అదుకుంటామని రెండు వందల యాబై గజల ఇంటి స్థలంతో పాటు నిర్మాణం చేయిస్తామని ప్రజాపాలనలో సైతం అప్ష్ను ఇచ్చారని ఇలాంటి అనేక అంశాలపై టిపిఎస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం అధ్యక్షతన చర్చించే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పేట భాస్కర్ ఉద్యమకారులను కోరారు.



## అంగన్వాడి సెంటర్లో అక్షర అభ్యాసం

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి, ఫిబ్రవరి 14: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అంగన్వాడి సెంటర్ 1 సాయిరాం కాలనీ 3 వ వార్డులో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వార్డ్ కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ చేత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అయినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తుమ్మనపెల్లి శోభారాణి, ఆయా లక్ష్మి, ఆశా వర్కర్ శారద, పిల్లల తల్లిదండ్రులు మరియు గర్భిణులు పాల్గొన్నారు.




## పుల్వామా అమరులకు నివాళి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14

గత ఉగ్రవాద పుల్వామా దాడిలో మృతి చెందిన అమరవీరులను స్మరించుకుంటూ రాయికల్ పట్టణంలోని స్థానిక అంగడి బజార్ వద్ద స్థానిక యువకులుజాతీయ జెండాను పదర్శించి వీర అమర సైనికులకు అశ్రు నివాళులర్పించారు. ఈ దాడిలో జరిగిన పిబ్రవరి 14 బ్లాక్ డే పరిగణిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగ శ్రీనివాస్,గంప ఆనందం, నరేందర్, చింత కుమార్, సాదిక్, ముఖిద్,రజాక్ లు పాల్గొన్నారు.



## వివాహ శుభకార్యానికి హాజరైన కె.వి రమేష్ రాజు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 14తెలంగాణ గోల్డ్ మాన్ గా పేరుపొందిన దుర్గం శ్రవణ్ కుమార్తె దీక్ష - వంశీ కృష్ణల వివాహం కింగ్స్ కోహినూర్ కన్వెన్షన్ గుడిమల్కాపూర్ రోడ్ మైదిపట్నంలో జరిగిన వివాహానికి హాజరైన మాజీ రైల్వే బోర్డు మెంబర్, లయన్ కెవి రమేష్ రాజు. నూతన దంపతులని గజమాలతో సన్మానించి, ఆశీర్వదించిన లయన్ కె.వి రమేష్ రాజు.



## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు


వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14 :భీమారం మండల కేంద్రానిక చెందిన యువకుడు దయ్య సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి దయ్య దయాకర్ గారి స్నేహితులు, బంధువులు,సన్నిహితులు మరియు సాహుద్యోగులు అందరు కలిసి 20,000/- రూపాయలు దయ్య సురేష్ గారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మీ కుటుంబానికీ అండగ ఉంటామని మనోధైర్యాన్ని నింపారు. తమతోపాటు సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.



## కాంగ్రెస్ లో చేరిన మహేశ్వరం బిఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 14 : ఈ రోజు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి రఘుమా రెడ్డి,మరియు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే కెఎల్అర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి కూన యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ కరోళ్ల రాములు ముదిరాజ్,మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి ,మొలగాసి.శ్రీనివాస్ ముదిరాజ్ ,కె.మైసయ్య ముదిరాజ్ గారు,ఎండిఎ నాయుమ్, చందు,కూన ప్రవీణ్ మాజీ వార్డు మెంబర్, తుమ్మలు అంజయ్య గౌడ్,తదితరులు కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ చేరిన ప్రతి ఒక్కరికి మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాగతం, ఈ కార్యక్రమంలో పాల్గొన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ దశరథ, మాజీ ఎంపీటీసీ ప్రేమలత లాజర్ కాంటెస్ట్ డ్ జెడ్పిటిసి కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ పాండు నాయక్,టౌన్ ప్రెసిడెంట్ అల్లే కుమార్ ,రాఘవేందర్ రెడ్డి ,తిరుపతయ్య ,కాకి యాదగిరి, గదగూటి జంగయ్య ,హరికృష్ణ,ఉప్పు గడ్డ ఉప సర్పంచ్ రాజ్ నాయక్,నారాయణ,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త సమ్మె భారత్ బంద్ ను జయప్రదం చేయండి




కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14.సదస్సు వాల్ పోస్టర్ విడుదల.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె భారత్ బందును విజయ వంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారుబుధవారం రోజున కోరుట్ల డివిజన్లోని మున్సిపల్ కార్మికులతో సన్నాహక సదస్సు వాల్పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు గడిచిన దేశంలోని ప్రజలకు రైతులకు కార్మిక వర్గాలకు ఎలాంటి మేలు చేయలేదన్నారు.బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తుందన్నారు. కనీస వేతనాలజీవోలు లేవు ఎనిమిది గంటల పనికి బదులుగా 12 గంటలు పెంచి సాధారణ సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారుసుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈపీఎఫ్ బోర్డు నుండి కనీస పెన్షన్ 10000 పెంచాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ విడుతలవారీగా పేర్మినెంట్ చేయాలని మున్సిపాలిటీలో టాక్సు వసూలుకు సంబంధం లేకుండా స్పెషల్ ఫ్రెండ్ ఇచ్చే ప్రభుత్వం వేతనాలు ప్రతినెల ఐదులోగా ఇవ్వాలన్నారు కేంద్ర ప్రభుత్వంరైతుల సమస్యలు పరిష్కరించాలని తరచూ పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ లపైన జిఎస్టి తగ్గించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి ఇల్లు లేని పేదవాడికి ఇల్లు ఇవ్వాలని అన్నారుపై పేర్కొన్న సమస్యలపై కార్మికులు ప్రజానికం పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలుపాలని కోరారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ రాజు సాయిలు నరసింహులు గంగారం సుగుణ నవీన్ రమేష్ గంగు రవి తదితరులు పాల్గొన్నారు



## బెజ్జంకి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన జె. కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14

సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన జె. కృష్ణారెడ్డి, బుధవారం రోజున మర్యాద పూర్వకంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా మేడమ్ గారు అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. రాబోవు ఎంపీ ఎలక్షన్లో సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు.



## బచ్చు అక్షయ్, కీర్తి నిశ్చితార్థ వేడుకకు హాజరైన మాజీ డిజిపి గోపీనాథ్ రెడ్డి

శంకర్పల్లి: ఫిబ్రవరి 14: (వార్త మిర్రర్): శంకర్పల్లి పట్టణానికి చెందిన శ్రీరామ జ్యువెలర్స్ యజమాని బచ్చు అక్షయ్, కీర్తిల నిశ్చితార్థ వేడుక బుధవారం మదినగూడలోని జిఎస్ఎం మాల్ మధుర హాల్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ డిజిపి గోపీనాథ్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. నూతన దంపతులను మాజీ డిజిపి ఆశీర్వదించారు. అనంతరం వారిరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. బచ్చు చంద్రశేఖర్, అనురాధ పాల్గొన్నారు.



## వసంత పంచమి సందర్భంగా అంగన్వాడి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14రాయికల్ మండలంలోని కిష్టంపేట అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి సందర్భంగా అంగన్వాడి టీచర్లు పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.. అనంతరం పిల్లలకు పుట్టినరోజు వేడుకలు జరిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నపిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని, నర్సరీ మరియు ఎల్కేజీ, యూకేజీ సంబంధించిన సిలబస్ కూడా చెపుతున్నామని అన్నారు.. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మ్యాకల దివ్య, మ్యాకల అన్నపూర్ణ,ఆయాలు దేవరాజు, రాజేశ్వరి , పేరెంట్స్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు..



## కొత్తపల్లి మాణికేశ్వరి మాత ఆశ్రమానికి వచ్చే భక్తులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: ట్రాఫిక్ ఎస్ఐ విట్టల్ రెడ్డి

శంకర్పల్లి: ఫిబ్రవరి 14: (వార్త మిర్రర్): శంకర్పల్లి మండల పరిధి కొత్తపల్లి గ్రామ శివారులో గల మాణికేశ్వరి మాత ఆశ్రమానికి వచ్చే భక్తులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ విట్టల్ రెడ్డి అన్నారు. బుధవారం ఎస్సై మాణికేశ్వరి మాత ఆలయాన్ని సందర్శించారు. ఎస్సై మాట్లాడుతూ 16వ తేదీ రథసప్తమి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజు, హనుమంతు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వీర జవాన్లకు నివాళులర్పించిన లిటిల్ స్టార్ స్కూల్ యాజమాన్యం

శంకర్పల్లి: ఫిబ్రవరి 14: (వార్త మిర్రర్): 14పిబ్రవరి 2019 సంవత్సరంలో జరిగిన దాడి యావత్ భారతం మర్చిపోలేని సంఘటన అని లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ సంజీత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శంకర్పల్లి పట్టణ పరిధిలోని పాఠశాలలో వీర జవాన్ల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ మన దేశ సైనికులు 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు. నాటి నుండి బ్లాక్ డే గా జరుపుకోవడం లో భాగంగా విద్యార్థులందరూ జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించి పూలమాలలు వేశారు. బ్లాక్ డే ని గుర్తు చేసుకొని వీరమరణం పొందిన జవాన్లకు మౌనం పాటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, శిరీష పాల్గొన్నారు.



## ప్రగతిలో వీర సైనికులకు ఘన నివాళి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14 2019 ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో వీరమరణం పొందిన భారత జవాన్లకు నివాళులర్పిస్తూ, రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ దేశసేవ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని సైనికుల త్యాగాన్ని మనందరం గుర్తించాలని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతి శిషుమందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం



మందమర్రి ఫిబ్రవరి 14: వార్త మిర్రర్ ప్రతినిధిపట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వసంత పంచనిని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం మహెూత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరా లయం ప్రధాన అర్చకులు అనంతచార్యులు చేతుల మీదుగా 40 మంది చిన్నారులకు అక్షరాభ్యాస మహెూత్సవం నిర్వహించడం జరిగింది.గతానికి భిన్నంగా ఈ సంవత్సరం అధిక సంఖ్యలో చిన్నారులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొనడం హర్ష నేయమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి. దాసరి రాములు,అధ్యక్షులు బండారు సూరిబాబు,ప్రబారి సూరం లక్ష్మీనారాయణ,బత్తుల సతీష్,తోట రమేష్, ప్రధానాచార్యులు కట్ట శిరీష,ఆచార్య బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకి ప్రముఖ వ్యాపారి బత్తుల సతీష్ పూజ సామాను, అరటి పండ్లు బుక్స్ పాఠశాల విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు బలపాలు అందచేశారు.



## నిరుపేదల ఆకలి తీర్చడమే కోరుట్ల సేవాదల్ లక్ష్యం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14.

కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ దేవాలయంలో వసంత పంచమిని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అన్నం కూరలు మిగలగా విషయం తెలుసుకున్న కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు అట్టి అన్నం కూరలను పట్టణంలోని సుమారు 150 మందికి పంపిణీ చేసి వారి ఆకలి తీర్చడం జరిగింది.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎక్కడైనా ఫంక్షన్లలో అన్నం కూరలు మిగిలితే వృధా చేయకుండా నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు.మేము అందుబాటులో లేనిపక్షంలో మీరే స్వయంగా పంపిణీ చేసి నిరుపేదల ఆకలి తీర్చాలని కోరారు.




## శ్రీకృష్ణ మాక్స్ కోఆపరేటివ్ సొసైటీ పినో పేమెంట్ బ్యాంక్ లో ఆధార్ సేవలు

దేవరకొండ ఫిబ్రవరి 14 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో డిండి రోడ్డులో శ్రీకృష్ణ మాక్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఫినో పేమెంట్ బ్యాంక్ దేవరకొండ బ్రాంచ్ నందు బుదవారం నాడు సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సోమనబోయిన శ్రీశైలం యాదవ్ చేతుల మీదుగా ఆధార్ సర్వీస్ సెంటర్ ప్రారంభించారు.ఈ ఆధార్ సెంటర్ నందు ఆధార్ ఎన్రోల్మెంట్ కొరకు మరియు ఆధార్ కార్డు అప్డేట్స్ చేయబడుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క పథకాలకు ఆధార్ కార్డు ముఖ్య ఆధారం కావున సొసైటీ సభ్యులకు దేవరకొండ ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ యొక్క ఆధార్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది అని తెలియజేశారు. ఈ అవకాశాన్ని దేవరకొండ పరిసర ప్రాంత ప్రజలు సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ప్రారంభం కార్యక్రమంలో ఫినో పేమెంట్ బ్యాంక్ ఆధార్ సర్వీస్ ఎంప్లాయ్ లాల్ సింగ్ బ్రాంచ్ మేనేజర్ మండల నరసింహ , మార్కెటింగ్ ఆఫీసర్స్ ప్రసన్న కుమార్ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా.సంగిశెట్టి పరమేష్ ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిజాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వరు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి నీలూరి రుషింగప్ప ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాలరావు భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా సంగిశెట్టి పరమేష్ ని ప్రకటించారు, వేణుగోపాలరావు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో యువతతో సంగిశెట్టి పరమేష్ కు ఉన్న ఫాలోయింగ్. కుల సంఘాలతో. సంఘాల నాయకులతో. ఉన్న అనుబంధాన్ని. చేనేత ఐక్యవేదిక ద్వారా చేనేత రంగాన్ని బలోపేతానికి కృషిచేసిన తన పనితీరును చూసి. తాను చేసే సేవా కార్యక్రమాలని దృష్టిలో ఉంచుకొని. మల్కాజ్గిరి నియోజకవర్గం పై జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జెండా ఎగరవేయాలని లక్ష్యంతో ఒక చేనేత సామాజిక వర్గానికి చెందిన. సంగిశెట్టి పరమేష్ కు అవకాశం ఇచ్చామని తెలిపారు.



## ఎస్ ఎస్ టెంట్ హౌజ్ ప్లవర్ డేకరేషన్ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చందంపేట ఫిబ్రవరి 14 వార్త మిర్రర్ :చందంపేట మండలం పోలేపల్లి గెట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ డీజే సౌండ్,టెంట్ హౌజ్, ప్లవర్ డేకరేషన్ షాపును బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... యువత స్వయం శక్తితో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ ఏలేష్,తరి గోవర్ధన్, అందుగుల సైదులు,విజయ్,ఉదయ్, ఆడపు సురేష్ పెద్దలు వెంకటరెడ్డి సాయిలు శివ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు ఏఇఆర్ఓ చెన్నయ్య



మిర్యాలగూడ, ఫిబ్రవరి 14:-( వార్త మిర్రర్)నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాషణమండలి పట్టభద్రుల నియోజకవర్గంలో ఫారం 18ద్వారా ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని మిర్యాలగూడ ఆర్డీఓ, సహాయ ఓటు నమోదు అధికారి బై. చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నమోదు గడువు ఫిబ్రవరి 6తో ముగిసిందని ఆ లోగా దరఖాస్తూ చేసుకున్న వారి విషయంలో ఫిబ్రవరి 14వరకు అభ్యంత్రాలు స్వీకరించామని తుది జాబితా ఏప్రిల్ 14 ప్రచురిస్తామని ఆయన అన్నారు. నమోదు ప్రక్రియ ఆగదని ఆయన అన్నారు.

## ప్రార్ధన మందిరంలో వ్యక్తిపై దాడికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన దళితరత్న బుర్రి వెంకన్న



దేవరకొండ ఫిబ్రవరి 14 వార్త మిర్రర్ ఇటీవల చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం.నార్సింగ్ జాన్వాడలోని ఓ ప్రార్థన చర్చి మందిరం కొంతమంది వ్యక్తులు మందిరంలోకి చొరబడి అందులో ఉన్న వారిపై దౌర్జన్యంగా చితకబాదిన దుండగు లను విచారణ చేసి దాడులకు పాల్పడిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం భారత రాజ్యాంగంలో అందరికీ సమానత్వంగా కల్పించినటువంటి హక్కులను కొందరు మతతత్వ శక్తులు స్వేచ్ఛను హరిస్తూ క్రిస్టియన్ మందిరాలపై దాడులు చేయడం చాలా దుర్మార్గమని మందిరంలోకి చొరబడి దౌర్జన్యంగా వారిపై దాడులకు పాల్పడడం కర్రలతో రాడ్లతో దాడికి తెగబడ్డ దుండగులను విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధ్యులకు న్యాయం చేయాలని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు వేయాలని భారతదేశంలో ఎవరి మతాన్ని వాళ్లు స్వీకరించే విధంగా స్వేచ్ఛ సమానత్వం కల్పించినటువంటి భారత రాజ్యాంగ హక్కులను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరికి వారి వారి మతాన్ని వాళ్ళు గౌరవించుకునే విధంగా వారికి ప్రభుత్వాలు ఎలాంటి మతపరమైన సమస్యలు వచ్చిన దాడులకు పాల్పడిన వారిపై కఠినమైన శిక్షలు విధించాలని నేటికీ భారత రాజ్యాంగం భారతదేశంలో అమలు అయినప్పటికీ రాజ్యాంగ పదాలు మరియు ప్రాథమిక హక్కులకు భంగం జరుగుతుందన్నారు స్వేచ్ఛ సమాన హక్కులను హరిస్తున్నారు అని ఇటువంటి దంతాలు తలెత్తకుండా తక్షణమే కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.



## ఘనంగా పోచమ్మ బోనాలు

మందమర్రి ఫిబ్రవరి 14: వార్త మిర్రర్ ప్రతినిధిసమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆర్కే 1ఏ గని పాలవాగు వద్ద నిర్వహించనున్న జాతర ప్రారంభానికి ముందు జాతర ప్రాంగణంలోని పోచమ్మ గుడి వద్ద బోనాల కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, ఆర్కే ఒసిపి ఎజెంట్ ఎం గోవింద రావు,ఆర్కే 1ఏ గని మేనేజర్ బి జయంత్ కుమార్,కేకే5 గని సంక్షేమ అధికారి కార్తిక్, ఎ ఐ టి యూ సీ నాయకులు సలెంద్ర సత్యనారాయణ,దాగం మల్లేష్,ఎండీ అక్బర్ అలి, పూజారి దూలం కనకయ్య, భక్తులు,ఉద్యోగులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆనంతరం సమక్క సారలమ్మ జాతరను లాంఛనంగా ప్రారంభించారు.



## కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలకు సమ్మెతో గుణపాఠం చెప్పాలి -సీఐటియు నాయకులు నాగరాజ గోపాల్


మందమర్రి ఫిబ్రవరి 14: వార్త మిర్రర్ ప్రతినిధి కామ్రేడ్ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో బొగ్గు రంగాన్ని కాపాడుకునేందుకు కోలిండియాతో పాటు సింగరేణి కార్మికులు పాల్గొని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సమ్మె ద్వారా గుణపాఠం చెప్పాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సి ఐ టి యు)డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ నాగరాజు గోపాల్ కార్మికులను కోరారు.బుధవారం ఏరియా లోని కేకే ఒసిపిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం, యాజమాన్యాలు సీఎంపిఎఫ్ ను 10శాతం చెల్లించేలా లేదా అసలు చెల్లించకుండా చట్టాన్ని మారుస్తున్నారని కోలిండియాలో నడుస్తున్న బొగ్గు బావులను వేలం వేస్తున్నారని ఉన్న హక్కులు లేకుండా చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలలోని వాటాలను విదేశీ పెట్టుబడిదారులకు అమ్ముతూ భవిష్యత్తులో ప్రభుత్వ రంగ సంస్థలు లేకుండా చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. కార్మిక చట్టాల స్థానంలో చట్టబద్ధతలేని లేబర్ కోడ్ లను తీసుకురావడంతో భవిష్యత్తులో కార్మికులకు వేతనాలు పెరగవని సంక్షేమ కార్యక్రమాలు అమలు కాకుండా కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారి ఉద్యోగ భద్రత లేకుండా చేసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లోని కార్మికులతో పాటు ప్రైవేటు కార్మికులు అందరూ భారత్ బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొంటున్నందున సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని కార్మిక వర్గ ఐక్యతను చాటాలని ఆయన కార్మికులను కోరారు. ఇప్పటికే కోల్ ఇండియా,సింగరేణికి కొత్త బావులను కేటాయించక పోవడం మరికొన్నింటికి అనుమతులు ఇవ్వకపోవడం వల్ల బొగ్గు సంస్థలు నిర్వీర్యం అయ్యే ప్రమాదముందని,దీని మూలంగా భవిష్యత్తు ఎలా ఉంటుందో ఆలోచించాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. కొన్ని యాజమాన్య అనుకూల యూనియన్లు దేశ, రాష్ట్ర,జిల్లా,మండలాల స్థాయిలో కలిసి సమ్మె ప్రచారం నిర్వహిస్తున్నప్పటికి సింగరేణిలో తమ పైరవీలు జరగవని సమ్మె ప్రచారం నిర్వహించని యూనియన్లకు బుద్ధి చెప్పేలా కార్మిక వర్గం అంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి, కార్యదర్శి అల్లి.రాజేందర్, ఆర్గనైజర్ జడల ప్రవీణ్,పిట్ కార్యదర్శి ఎండి ఆరిఫ్, కార్మికులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఏసీపీగా కె. పీటర్ వాట్సల రాజు



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 14 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఏసిపి, డిఎస్పీల బదిలీలు జరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న కే.శ్రీనివాసరావు శంషాబాద్ ఏసీపి గా బదిలీ అయ్యారు. టీఎస్ లెవెల్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కె. పీటర్ వాట్సాల రాజు ఇబ్రహీంపట్నం ఏసీపీగా నియమించబడ్డారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గాడ్గేబాబా జయంతి ఘనంగా నిర్వహించాలని టిఆర్ఆర్ఎస్ పిలుపు




హైదరాబాద్, వార్త మిర్రర్:ఈనెల 23వ తేదీన దేబూజీ ఝింగ్రాజి జానోర్కర్ సంత్ గాడ్గే బాబా 148వ జయంతి కార్యక్రమన్ని ఘనంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రజక కులబందువులకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.మహారాష్ట్ర అమరావతి జిల్లా అంజన్ గావ్ తాలుకా షేన్ గావ్ గ్రామంలోసక్కుబాయి జింగ్రాజీ నిరుపేద కుటుంబంలో జన్మించిన దేబూజీ ఝింగ్రాజి జానోర్కర్(సంత్ గాడ్గేబాబా) ఫిబ్రవరి 23,1876 లో జన్మించారు .సుప్రఖ్యాతుడైన సాధువు, సంఘ సం స్కర్త,సంచార భిక్షువు ,గ్రామాలలో శుభ్రత ,తోటివారికి సాయపడే లక్షణం,కులనిర్మూలన, ఆధ్యాత్మిక చైతన్యం, అంటరానితనం నిర్మూలన, సేవ వంటివాటిని ప్రచారం చేస్తూ అనేక పాఠశాలలు నిర్మించిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన సంత్ గాడ్గేబాబా జయంతిని ప్రతి ఊరిలో నిర్వహించి రజక కులస్తులకు ఆయన చేసిన సేవలను మీమీ ప్రాంతాల్లో తెలియజేయాలని టిఆర్ఆర్ఎస్ తరపున కోరుతున్నాం.రాష్ట్ర కమిటీతెలంగాణ రజక రిజర్వేషన్ సమితి



## దేవరకొండ ఎంపీడీవోను సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు

దేవరకొండ ఫిబ్రవరి 14 వార్త మిర్రర్ గత మూడు సంవత్సరాలుగా దేవరకొండ ఎంపీడీవో గా పనిచేసిన శర్మ మండలంలో గ్రామాలను అభివృద్ధి పరిచే విధంగా పనిచేశారని దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ అన్నారు. దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దేవరకొండ మండల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన సన్మాన ఉత్సవ కార్యక్రమానికి దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ ఎంపీడీవో గా పని చేసిన శర్మ బదిలీపై సిద్దిపేట కు, అదే కార్యాలయంలో ఎంపీఓ గా పని చేసిన సివిఎన్ రావు కొండమల్లేపల్లి మండలానికి బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న ఎంపీడీవో ఎంపీవోను కార్యాలయ సిబ్బంది మండల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శర్మను ఎంపీ ఓ సి వి ఎన్ రావును పూలమాలతో శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు బదిలీలపై పనిచేసిన చోటు నుండి మరొక చోటుకు వెళ్లడం సహజమే. ప్రస్తుతం పని చేసిన మండలంలో గత మూడు సంవత్సరాలుగా ఎంపీడీవో గా పని చేసిన తీరు చాలా అద్భుతంగా ఉందని దేవరకొండ మండలంలో ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులతో ఆయా గ్రామాల సర్పంచ్లతో ఎంపీ ఎంపీటీసీలతో ఎప్పటికప్పుడు సమావేశాలు వారి గ్రామాలలోని సమస్యల పట్ల వాటిని పరిష్కరించే దిశగా సమన్వయంతో పని చేశారని వారన్నారు. ముఖ్యంగా దేవరకొండ మండలంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధి గ్రామాల అవసరాలు తో పాటు గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కార్యదర్శులను సమన్వయపరుస్తూ పనిచేశారని వారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసిన కాలంలో కొన్ని ప్రాంతాలలో వారి సేవలు వారు చేసిన సేవను ప్రజలు ఆ ప్రాంతానికి చెందిన వారు గుర్తించే విధంగా పనిచేశారన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరుల విభాగాల్లోని వారు పాల్గొన్నారు.



## తుర్కపల్లి మండల ఎంపిడిఓ గా బాద్యతలు స్వీకరించిన ఝాన్సీ లక్ష్మిబాయి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల ఎంపిడిఓగా బాద్యతలు స్వీకరించిన "జాన్సీలక్ష్మీబాయినీ ... శాలువ మరియు పుష్ప గుచ్ఛం తో స్వాగతం పలికిన ,మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి ( సూపరింటెండెంట్ ) ఇన్నారెడ్డి మండల పరిషత్ అధికారి(ఎంపిఓ)ద%శీ%తూరి వెంకటేశ్వర్లు గౌడ్ , సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ , టైపిస్ట్ మెరుగు ధర్షన్ మొదలగు వారు పాల్గొన్నారు. నూతన మండల అభివృద్ధి అధికారిణి (ఎంపిడిఓ)కి పడాల వనిత ( సర్పంచ్ 2019 - 2024 )శుభాకాంక్షలు తెలియజేశారు.



## భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం మరియు భువనగిరి అసెంబ్లీ ప్రవాస్ యోజన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం మరియు భువనగిరి అసెంబ్లీ ప్రవాస్ యోజన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని సమావేశంలో ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ చేస్తున్నా సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్ళాలి అని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేసిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వకర్మ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మెకు దూరంగా ఉండండి

## - విధులకు హాజరై లక్ష్య సాధనలో సహకరించండి

## -సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్

మందమర్రి ఫిబ్రవరి 14: వార్త మిర్రర్ ప్రతినిధికొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈనెల 16న దేశ వ్యాప్తముగా ఒకరోజు సార్వత్రిక సమ్మె చేపడుతూ సమ్మెలో లో సింగరేణి కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చాయని, కానీ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి లేవని దీనిని దృష్టిలో పెట్టుకొని కార్మికులు సమ్మెకు సహరించకుండ విధులకు హాజరు కావాలని సింగరేణి సి ఎండ్ ఎండి ఎన్ బలరాం కోరారు.బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుల చేసి మాట్లాడారు.సమ్మె డిమాండ్లలో సింగరేణి యజమాన్యం తీర్చగలిగినవి లేవని సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని కార్మికులు ఆలోచించాలని అని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఆయన కోరారు.ప్రస్తుతం వివిధ కారణాలతో ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుందని కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని లాభాల నుండి లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతునదని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన 47 రోజులలో లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు కార్మికులు దూరంగా ఉండి విధులకు హాజరై 2023-24 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.





# ఇథనాయిల్ కంపెనీ ప్రతినిదులను నిర్బంధించిన గ్రామ మహిళలు,గ్రామస్తులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ పరిధిలోని గ్రీన్ వేస్ బయో ఎనర్జీ ప్రవేట్ లిమిటెడ్ కంపెని ప్రతినిధి రమేష్ గ్రామ పంచాయితీ ఆవరణలో కంపెనీ గురించి మాట్లాడుదాం అని గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిమిత్తం గుగ్గిళ్ల గ్రామ పంచాయతీకి రావడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కూడా ప్రభుత్వ అనుమతి తీసుకోవచ్చని మాట్లాడారు.కంపెనీ ప్రతినిధి గ్రామస్తులకు కంపెనీ పడితే ఉద్యోగ అవకాశాలు,ఎక్కువ వుంటాయని పర్యావరణం కలుషితం కాదని గ్రామస్తులకు సర్దిచెప్పే క్రమంలో గ్రామస్తులు,మహిళలు ఆగ్రహానికిలోనై సావనైన చస్తాం గాని మా గ్రామంలో ప్యాక్టరీ వద్దని గ్రామస్తులు ఎన్ని సార్లు వద్దని మొరపెట్టుకున్న వినట్లేదని గ్రామ ప్రజలు,మహిళలు ఆగ్రహనికి లోనై కంపెనీ ప్రతినిధులను గ్రామ పంచాయితీలో నిర్బంధించారు.అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఏసీపీ,సి ఐ,ఎస్సై వచ్చే వరకు అలాగే గ్రామ పంచాయితీలో ఉంచారు.పోలీసులకు గ్రామస్తులకు సద్దిచెప్పడంతో వారిని విడిచి పెట్టారు.ఈ ధర్నాలో గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన బుగ్గారం జెడ్పిటిసి బాదినేని రాజేందర్

వార్తమిర్రర్, రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14

ధర్మపురి మండలం దొంతపూర్ గ్రామంలో బుధవారం రోజున మాజీ ఎంపీటీసీ ఐత గణపతి నూతనంగా నిర్మించుకున్న భవనంలో గృహ ప్రవేశం చేసారు... ఈ సందర్భంగా వారికి బుగ్గారం జెడ్పిటిసి బాదినేని రాజేందర్ హాజరై ఐత గణపతి దంపతులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కోనాపూర్ పిఏసిఎస్ చైర్మన్ గుర్నాథం మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొక్కుల గంగారెడ్డి, పాత్రికేయులు తిరుమల శంకర్, అత్తినేని చిన్న రాజం తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



# సిలిండర్ లని సీజ్ చేసిన అధికారులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ లో పలు హెూటల్స్ టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్స్ బదులు డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారని ఫిర్యాదులు అందడంతో నల్లగొండ డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నార్కట్ పల్లి డిటిసిఎస్ జ్యోతి, సిఎస్ ఆర్ ఐ లింగస్వామి లు తనిఖీలు చేసి కమర్షియల్ సిలిండర్ బదులు డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న వారిపై కేసులు నమోదు చేసి 26 సిలిండర్లను సీజ్ చేయడం జరిగింది. హెూటల్స్ టిఫిన్ సెంటర్స్, లలో కమర్షియల్ సిలిండర్ వాడాలని డొమెస్టిక్ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# రాయికల్ మండలంలో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 14

రాయికల్ మున్సిపల్ పరిధిలో వసంత పంచమి సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పద్మావతి సమక్షంలో రాయికల్ 6 వార్డులో గుడి కోటలోని వినాయక మందిరంలో రాయికల్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు 8,9,10,01,02 అంగన్వాడి టీచర్ల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా రెండు సంవత్సరాల ఆరు నెలల పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడి కేంద్రంనకు పిల్లలను పంపాలని పిల్లలకు నర్సరీ మరియు ఎల్కేజీ, యూకేజీ. సంబంధించిన సిలబస్ చెప్పడం జరుగుతుంది. శాస్త్రీయ పరిజ్ఞానం సృజనాత్మకత ఆటపాటలతో పిల్లలకు విద్యను అందించడం, పిల్లలకు చిన్న కండరాలు పెద్ద కండరాలగా అభివృద్ధి, శారీరక అభివృద్ధి పెంపొందించడం జరుగుతుంది మరియు పిల్లల మేధో వికాసం విధానంగా వారికి మైలురాళ్లు అనగా ప్రోగ్రెస్ కార్డు ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా 6వార్డ్ కౌన్సిలర్ అన్వర్ బేగం, పిల్లల తల్లులు, స్కూల్ పిల్లలు, అంగన్వాడీ టీచర్లు మిట్టపల్లి పద్మ, దీకొండ ఉమాదేవి, ఉప్పుల రమాదేవి, సుమలత, పుష్పలత, ఆయమ్మ, సుభద్ర పాల్గొనడం జరిగింది. మండలంలోని రామాజీపేటలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి, నిషిత, భాగ్యలక్ష్మి, టీచర్లు, మైతాపూర్ లో పద్మలత, మమత, ఇటిక్యాల, తాట్లవాయ కేంద్రంలో అక్షరాభ్యాసం చేయడం జరిగినది.



# 16 న జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయాలని: తుమ్మల వీరారెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు .చిట్యాల మండల కేంద్రంలో స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో బుధవారం నాడు జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( సిఐటియు) చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కార్మిక ,రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలతో అచ్చా దిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భార్ భారత్ ,మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి, రాజకీయ ప్రయోజనాలు పొందిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను మోసం చేసిందని, ప్రతి పేదవారికి 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామని, మరోసారి మాయమాటలు చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతులపై టీయర్ గ్యాస్ ,జలపిరంగుల ప్రయోగం చేసి, దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు ఆరూరి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం జిట్ట నగేష్ ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సిరిపంగి యాదయ్య, మంకాల మల్లయ్య ,మేడి శంకరయ్య, గోలి నరసింహ, మిరుదొడ్డి రాజమణి ,పామనుగుల రాములు ,పబ్బు సైదులు, గోపాల్ ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా సాయి సన్నిధిలో సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

## చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు



చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 14 బుధవారం వసంత పంచమి సందర్భంగా చింతపల్లి సాయి సన్నిధిలో సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. చదువుల తల్లి సరస్వతి దేవిని స్తుతించే పవిత్రదినం కావడంతో చింతపల్లి సాయి సన్నిధిలో ఘనంగా సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వసంత పంచమి కావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో వచ్చారు. తెల్లవారుజాము నుంచే పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తులు అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సాయి సన్నిధి ట్రస్ట్ సభ్యులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఆలయ చైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు.



# శ్రీ షిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

దేవర కొండ ఫిబ్రవరి 14 వార్త మిర్రర్ :వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయించిన చిన్నారులకు జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి కటాక్షం లభిస్తుందని శ్రీ షిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయం అధ్యక్షులు ఇల్లెందుల శ్రావణ్ కుమార్ అన్నారు.దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు వసంత పంచమి పురస్కరించుకొని శ్రీ శిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అమ్మవారి పుట్టిన రోజు కావడంతో దర్శనం కోసం భక్తులు తెల్లవారుజామునుంచే బారులు తీరారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఇల్లెందుల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూసరస్వతి అమ్మవారికి వసంత పంచమి చాలా ప్రీతికరమైన రోజు. అక్షరాభ్యాసానికి యోగ్యకరమైనరోజు.. అందుచేత చాలా మంది తమ పిల్లలకు ఈరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



# పలు విద్యాలయాలలో అట్టహాసంగా వసంత పంచమి వేడుకలు

చిట్యాల వార్తా మిర్రర్చిట్యాల పట్టణంలో కృష్ణవేణి విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసము కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ కే.శ్రీధర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా చిన్న జీయర్ స్వామి ప్రియ శిష్యులు యోగేష్ ప్రభు తో పాటు చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ప్రధానార్చకులు శ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ, పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అనంతరము మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రథమంగా తల్లిదండ్రులను పాదాభివందనం తీసుకోవాలి అలాగే తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం పొందిన గురువుల పట్ల కృతజ్ఞతా భావంతో మెలగాలి అని అన్నారు ముఖ్యంగా పాఠశాలలో గురువులు బోధించే విద్యా బోధనను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యంగా ఈరోజు వసంత పంచమి అంటే చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టినరోజు సందర్భంగా ప్రతి తల్లిదండ్రులు సరస్వతీ దేవి కటాక్షం తో చదువులలో రాణించాలని వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయితీగా వస్తున్నటువంటి మన యొక్క సాంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు యాదగిరి, పండితులు రాజేష్ శర్మ, శుభం మిశ్రా,ఉపాధ్యాయులు జే మల్లేష్, మోయిన్, వరదరాజన్, శేఖర్ ,శ్రీనివాస్ ,జానకి రాములు ,సత్యం, సత్యవతి, లావణ్య, పుష్పలత రాణి,బాలమణి,సంధ్య, అరుణ,రాధిక,వి జ్యోతి,ఆర్ జ్యోతి, శివాని,ప్రసన్న,సౌమ్య,రజిత,దివ్య విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఆక్స్ఫర్డ్ లో వసంత పంచమి వసంత పంచమి వేడుకలను పట్టణంలోనీ ఆక్స్ఫర్ స్కూల్ లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సరస్వతి మాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారు. ఈ సందర్భంగా నర్సరీ విద్యార్థులకు పాఠశాల పేరెంట్ గుంటోజు భవాని పలకను పంపిణీ చేశారు. పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ ఉపాధ్యాయులు నమ్ముల ఆనందకుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, యాకారి యాదయ్య, షమీమ్ ఉన్నిసా బేగం, ఎస్ జ్యోతి, పి స్వాతి, సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, జుబేదా, ఆసియా, మౌనిక, ప్రసన్న, కీర్తి తదితరులు పాల్గొన్నారు



# మేడిగడ్డ పాపం బిఆర్ ఎస్ పార్టీదే - కాసం వెంకటేష్

చిట్యాల వార్తా మిర్రర్ :మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి వల్లే జరిగిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశం అన్నారు. బిజెపి విజయ్ సంకల్పయాత్ర సన్నాఫ్ సమావేశంలో భాగంగా చిట్యాల పట్టణంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ అధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవినీతితో అభివృద్ధిలో వెనుకబడిందని ప్రభుత్వాలు మారితే పరిస్థితులు మారుతాయని ప్రజలు ఓటు వేస్తే పోయి మీద నుండి పెనం మీద పడ్డట్టు అయిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బ్రోకర్ల పార్టీ అని ఎద్దేవా చేశారు.ఏ ఆర్ ఎం బి కి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం చేసి ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మేడిగడ్డపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని అడిగి ముఖ్యమంత్రి అయ్యాక సిట్టింగ్ జడ్జితో విచారణ అంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 60 పథకాలు 420 హామీలను ఇచ్చిందని కానీ నేటికీ ఒక్క హామీ మాత్రమే నెరవేర్చిందని విమర్శించారు. శ్వేత పత్రాలు తీయడం కాదని అందులోని విషయాలపై విచారణ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బిజెపితోనే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బిజెపి హయాంలోనే దేశం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా ఎదుగుతుందని బిజెపి పాలన తోనే దేశ అభివృద్ధి పిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో విజయ్ సంకల్పయాత్ర పిబ్రవరి 20నుండి ప్రారంభించి ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని అన్నారు.అసెంబ్లీ ప్రబారి డా. రవి నాయక్, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మోగిలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలీ ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, పొట్లపల్లి నరసింహ, కన్నెబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్ గోశిక వెంకన్న, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.